క్లుప్తంగా

సన్మానం



నర్సంపేట : రెడ్డి ఐక్య కార్యాచరణ సమితి(ఐకాస) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గోపు జైపాల్‌రెడ్డిని పట్టణంలోని రెడ్డి కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు కంది గోపాల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జేఏసీ రాష్ట్ర నూతన కమిటీలో తనకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రెడ్డి కుల బంధువుల సమస్యలు, విద్యారంగం, వాణిజ్య, వ్యాపార, నిరుద్యోగ యువతకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారానికి పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాకుబ్‌రెడ్డి, కంది గోపాల్‌రెడ్డి, తొగరు మల్లారెడ్డి, కటుకూరి జయపాల్‌రెడ్డి, బొమ్మనపల్లి కేశవరెడ్డి, బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, బూర మోహన్‌రెడ్డి, మోతె సంపత్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్‌రెడ్డి, మోతె తిరుపతిరెడ్డి, కందుకూరి వెంకట్‌రెడ్డి, మోతె సత్యనారాయణరెడ్డి, బొద్దుల నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా'



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ లెవల్-2 పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాలలో రెండో, మూడో, ఐదో స్థానాలతో పాటు 32బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ నవీన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను శనివారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్‌రావు మాట్లాడుతూ.. ఐఎస్‌టీఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షల్లో 68మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా భవిష్యత్‌లో పోటీ పరీక్షలను ఎదుర్కొవడానికి కావాల్సిన నైపుణ్యాన్ని సాధించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ రాంకీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ మహేష్, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

మొరం అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్ చెరువు నుంచి రోడ్డు పనుల పేరుతో మొరం అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని కటాక్షపూర్ చెరువు వద్ద మొరం తవ్వకాలను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇకనైనా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, ఓబీసీ నాయకులు చిమ్మని దేవరాజు, బయ్యు తిరుపతి, మాజీ సర్పంచ్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో భారీగా అవినీతి, అక్రమాలు

పరకాల : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో భారీగా అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి విమర్శించారు. హనుమకొండలో తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌కు బయల్దేరిన పార్టీ శ్రేణుల ర్యాలీని శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా వందలాది మంది యువకుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబం స్వార్థ పూరిత పాలన సాగిస్తోందని మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడారు. బీఆర్ఎస్‌కు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు యువత సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ. జయంత్‌లాల్, కార్యదర్శి ఎర్ర రామన్న, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, కొలనుపాక భద్రయ్య, నాయకులు దుబాసి వెంకటస్వామి, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, ఆకుల రాంబాబు, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములివ్వం

● జీవనోపాధి కోల్పోతాం: రైతులు

నెక్కొండ: నాగపూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి తమ వ్యవసాయ భూములిస్తే జీవనోపాధి కోల్పోతామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అలంకానిపేట, చంద్రుగొండ, అప్పల్‌రావుపేట గ్రామాల రైతులతో శనివారం జాతీయ రహదారుల సంస్థ గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ అవార్డు విచారణ కార్యక్రమాన్ని నర్సంపేట ఆర్డీఓ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ.. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి తమ విలువైన భూములను ఇవ్వబోమని తేల్చి చెప్పారు. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వ ధర లెక్కల ప్రకారం భూములను ఇవ్వడం ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నించారు. ఎకరాకు రూ.12 లక్షల వరకూ చెల్లిస్తామని అధికారులు చెప్పుకొచ్చారని దీంతో అన్యాయం జరుగుతోందన్నారు. తమ భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేని పక్షంలో మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు రూ.60 లక్షల చొప్పున చెల్లిస్తేనే భూములు వదులుకుంటామని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ ధర ప్రకారం అలంకానిపేట శివారులో 40 మంది రైతులకు చెందిన 18.30 ఎకరాలకు గాను ఎకరానికి రూ. 12 లక్షలు, అప్పల్‌రావుటపే శివారులో 37 మంది రైతులకు 28.9 ఎకరాలకు గాను ఎకరానికి రూ. 6 లక్షలు, అలాగే చంద్రుగొండ శివారులో 1.02 ఎకరాలకు గాను ఎకరానికి రూ. 9 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, మార్కెట్ ధరల్లో భారీగా వ్యత్యాసం ఉందన్నారు. రైతుల డిమాండ్లు, అభ్యంతరాలను కలెక్టర్‌కు, జాతీయ రహదారుల రీజనల్ అధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ డీఎస్.వెంకన్న, డీఏఓ నాగరాజు, డీటీలు రేణుక, రాజ్‌కుమార్, ఆర్ఐ నరేందర్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సంగెం: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



నెక్కొండ : మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు, పాల్గొన్న అధికారులు, నాయకులు, రైతులు

వినతిపత్రం అందజేత

సంగెం : నాగపూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇవ్వబోమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి. ఇస్మాయిల్ అన్నారు. శనివారం ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్, రైతు సంఘం తరఫున ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతుల భూములు తీసుకుంటే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. రైతుల ఇష్టం లేకుండా భూములు తీసుకోవద్దని తెలిపారు. ఒకవేళ బలవంతంగా వ్యవసాయ భూములను తీసుకోవాలని చూస్తే వారితో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ఒక్కరోజులోనే కేసును ఛేదించిన పోలీసులు

చెన్నారావుపేట : కిరాణంలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలో ననుమాస రాజు(వీరస్వామి) చెందిన కిరాణం షాపును రోజు వారిగా సాయంత్రం మూసేసి ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం షాపు తీయడానికి వచ్చినప్పుడు తాళాలు పగుళగొట్టి గేటు తీసి ఉండటంతో దొంగలు పడ్డట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ సంపత్‌రావు, సీఐ హథీరాం, ఎస్సై విచారణ చేపట్టారు. విచారణలో సీసీ ఫుటేజీ, ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడు పర్వతగిరి మండలంలోని దౌలతనగర్ గ్రామానికి చెందిన బానోత్ దస్రుగా గుర్తించారు. కాగా దస్రు మహబూబాబాద్‌లో తిరుగుతున్నట్లు తెలుసుకుని పట్టుకున్నారు. గతంలో ఇతనిపై 20 కేసులు ఉన్నాయన్నారు. నర్సంపేట కోర్టుకి వెళ్లి వస్తున్న క్రమంలో ఈ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని చెప్పారు. జల్సాల కోసం చిల్లర దొంగతనాలు చేస్తున్నాడని పేర్కొన్నారు. దొంగతనానికి పాల్పడిన దస్రుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా ఒక్క రోజులోనే దొంగతనం కేసున ఛేదించిన పోలీసులను ప్రజలు అభినందించారు.

ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

రాయపర్తి : బడిఈడు పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని సర్పంచ్ కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. శనివారం మండంలోని కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను 'బడిబాట' కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1వతరగతి నుంచి 5వ తరగతి లోపు పిల్లలను కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రభుత్వం పాఠశాలలో మన ఊరు-మనబడి కార్యక్రమం కింద తరగతి గదులు, మరుగుదొడ్లు, ఫర్నీచర్ వంటి మౌలిక వసతులు కల్పించిందన్నారు. మండల విద్యాశాఖ అధికారి నోముల రంగయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కరపత్రాన్ని సమగ్రంగా రూపొందించి బడిబాట కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహిస్తున్న సందర్భంగా వారిని అభినందించారు. ఉపాధ్యాయులు వేరే పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాలకు రప్పించేట్లుగా కృషి చేయాలని కోరారు. ఎస్ఎంసీ చైర్మన్ మాలోత్ వసుంధర్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ, వార్డు సభ్యులు శ్రీనివాస్, జిల్లా రైతుబంధు డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బడిబాట కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యుల సమాఖ్య నాయకులు

నర్సంపేట: ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య నాయకులు సమాఖ్య అధ్యక్షుడు, గజ్వేల్ జెడ్పీటీసీ వంగ మల్లేశం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. స్పందించిన వినోద్‌కుమార్ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య నాయకులు సమాఖ్య గౌరవ అధ్యక్షుడిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఎన్నుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు ఎస్ఎన్.హరిబాబు, మిట్టపల్లి రాజమౌళి, ఎండి.హుస్సేన్, ఎస్‌డి.రబ్బాని, కె.మారయ్య, డి.అంజిరెడ్డి, జె.గంగాధర్, వంగరి విష్ణు, బూర్గుల రాజేశ్వర్‌రావు, బి.శ్రీనివాసరావు, డి.రామ్మూర్తి, కె.అశోక్, ఎఎస్.రెడ్డి, కొండల రావు, బి.కొమురయ్య, సుదర్శన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

'గోపా' సభ్యత్వ నమోదు



వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలో గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ నూతన సభ్యత్వ నమోదును గోపా జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల మధుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం నాయకుడు గోపా సభ్యత్వం తీసుకున్నారు.

విరాళం అందజేత



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయ ధ్వజస్తంభ ఏర్పాటుకు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి తమ తల్లిదండ్రులు ఎలమంచ రంగనాయకమ్మ, సోమరాజిరెడ్డిల జ్ఞాపకార్థం రూ. 2లక్షల చెక్కు విరాళాన్ని నిర్వాహకులు అందజేశారు. ఆలయ పురోగతికి తోడ్పాటు అందించడం పట్ల నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ

సంగెం : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారిణి తాటికొండ ఉమాదేవిని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు శనివారం పరామర్శించారు. ఉమాదేవికి ఇటీవల గుండె ఆపరేషన్ చికిత్స జరిగింది.

దంత పరిరక్షణపై అవగాహన

గూడూరు: ప్రతీ రోజు ఉదయం లేవగానే ముందుగా దంతాలను శుభ్రం చేసుకోవాలని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ వీరన్న, దంత వైద్యుడు భరత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు దంత పరిరక్షణ, ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పించారు.

అంబేడ్కర్ విగ్రహంతో బతుకులు మారవు

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్ : దళితులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మరిచి, 125అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల దళితుల బతుకులు ఏమి మారవని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం, రాములు నాయక్ తండా గ్రామాల్లో హత్ సే హత్ జోడోయాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా దొంతి మాట్లాడుతూ..125అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు వల్ల దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు అందరికి వచ్చేనా, దళితుడు సీఎం అయ్యేనా, అంబానీ అవుతారా, దళితులంటే చిన్న చూపు పోయేనా, దళితుల మీద పరువు హత్య ఆగేనా అని ప్రశ్నించారు.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్నే మార్చాలన్న కేసీఆర్ ఇప్పుడు రూ.150 కోట్లు ఖర్చుపెట్టి 125అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి, అంబేడ్కర్ జయంతి రోజునే ఆవిష్కరించి ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పేద ప్రజలకు అన్నిరంగాల్లో న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసే వారికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దొంతి మాధవరెడ్డి

దళితుల బతుకులు మారేనా?

చెన్నారావుపేట : 125అడుగుల అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుతో దళితుల బతుకులు మారుతాయా అని నర్సంపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావన్‌కుమార్ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్ పుట్టినరోజున విగ్రహం ఏర్పాటు చేయడం అనేది ఎన్నికల్లో దళిత ఓట్ల కోసమేనని అన్నారు. తొమ్మిదేళ్లుగా గుర్తుకు రాని విగ్రహం ఎన్నికల ముందే గుర్తుకు వచ్చింద అని అన్నారు.అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో గవర్నర్‌ని పిలవకపోవడం మహిళలోకాన్ని అవమానించినట్లేనని అన్నారు.

'నిరుద్యోగ మార్చ్'కు తరలిన నాయకులు



నిరుద్యోగ మార్చ్‌కు వెళ్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : హనుమకొండలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు శనివారం యువమోర్చా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజనిభారతి నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సందీప్, జూలూరి మనీష్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.

అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పిలుపు మేరకు హనుమకొండలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



సంగెం: సమ్మె నోటీస్ అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

సంగెం : నాలుగేళ్ల ప్రొబిషనరీ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 28నుంచి చేపట్టనున్న సమ్మెలో తాము పాల్గొంటామని శనివారం ఎంపీడీఓ కార్యాలయ అధికారికి నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

ఎంపీడీఓకు సమ్మె నోటీసు

చెన్నారావుపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ కోసం చేపట్టనున్న సమ్మె నోటీసును శనివారం ఎంపీడీఓ భారతికి అందించారు. తెలంగాణ పంచాయతీ సెక్రటరిస్ ఫెడరేషన్ (టీపీఎస్ఎఫ్) పిలుపు మేరకు ఈ నెల 28నుంచి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు.జూనియర్ కార్యదర్శులు రాజుకుమార్, రాజు, నిట్టు, వీరన్నలుసాంబరాజు, రంజిత్, అవినాష్, మహేష్, భరత్, శ్యామ్ ప్రసాద్, శ్రీనాథ్, మాలతీ, స్వరాజ్యం, ప్రమీల ఉన్నారు.

వైభవంగా సుదర్శన హోమం

సంగెం : మండలంలోని లోహిత దాసాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కలశపూజ, నవగ్రహాల పూజ, మూల విరాట్ మహాభిషేకం, సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఆలయపూజారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు టి.రవీందర్ రావు, సర్పంచ్ నాగినేని జ్యోతి జగన్‌మోహన్‌రావు, ఎంపీటీసీ అడ్డగట్ల దుర్గారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, భక్తులు

బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవం

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠించి ఏడాది అయిన సందర్భంగా శనివారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలను చేశారు. సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్, పురోహితులు మఠం రాజు, వార్డు సభ్యులు రామన్న, శ్రీశైలం, గ్రామపెద్దలు నరేందర్, వేణుగోపాల్, కోటి, యుగేందర్, సారంగపాణి, యాకయ్య, సురేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయానికి అనుసంధానం చేయాలి



నర్సంపేట రూరల్: రాజుపేటలో ఉత్తరాలు పోస్టు చేస్తున్న రామస్వామి



దుగ్గొండి: పీజీతండాలో..

నర్సంపేట రూరల్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఓడీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రామస్వామి నాయక్ అన్నారు. నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తర యుద్ధంలో భాగంగా ఉత్తరాలను శనివారం పోస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలనే కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసిన ఆ తీర్మానాన్ని అమలుచేయడం లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ దస్రు, ఎంపీటీసీ బాదావత్ వీరన్న, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్తర యుద్ధం

దుగ్గొండి : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్‌తో ఉత్తర యుద్ధం కార్యక్రమం కొనసాగుతుంది. శనివారం మండలంలోని చాపలబండ, అడవిరంగాపురం, పీజీతండా గ్రామాలలో రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పోస్టాఫీసునకు వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు పంపారు. ఈ కార్యక్రమంలో కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కొండం రమాదేవి, ఎడెల్లి రజిత, సునావత్ మంగమ్మ, రైతులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు గ్రామ కమిటీ ఎన్నిక



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా పరాచికపు శ్యాంసుందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కోఆర్డినేటర్ కడారి కుమారస్వామి తెలిపారు. ఉపాధ్యక్షులుగా పరాచికపు సంతోష్, పరాచికపు సదానందం, ప్రధాన కార్యదర్శిగా సాయి కిరణ్, జనరల్ సెక్రటరీగా పరాచికపు రామకృష్ణ, పరాచికపు సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరాచికపు సంతోష్, వేణు, సెక్రటరీ లక్కాకుల రాజేందర్, కోశాధికారిగా పరాచికపు కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఆత్మకూరు నర్సయ్య, కనకం ప్రశాంత్, రమేష్, సారయ్యలను ఎన్నిక చేశారు. వీరికి రాష్ట్ర అధ్యక్షుడు కొండదేవయ్య పటేల్, జిల్లా అధ్యక్షుడు దామెరశెట్టి ఉత్తరయ్య, నియోజకవర్గ కన్వీనర్ నాగిశెట్టి ప్రసాద్ ఆదేశాల మేరకు నియామక పత్రాలను కుమారస్వామి అందించారు.